# ఫేడౌట్

◆ జొన్నలగడ్డ రాధాకృష్ణ ◆

**ప్రతి పత్రికలోనూ ప్రూఫ్‌రీడర్స్ అనే శాల్తీలు వుంటాయి. పేపర్లో పడే సకల తప్పులకూ వీళ్ళదే బాధ్యత.**

అయితే వీళ్ళా విషయం చచ్చినా ఒప్పుకోరు. ఆ తప్పులన్నీ విధి వక్రించి నందువల్ల జరిగాయంటారు. పేపర్లో తప్పులతో పాటు ఎన్నో కొన్ని ఒప్పులు కూడా పడుతూ వుంటాయనీ తాము అత్యంత అప్రమత్తంగా వుండటం వల్లనే అన్ని ఒప్పులు అచ్చవుతున్నాయనీ వీళ్ళు బుకాయిస్తారు. ప్రూఫ్ రీడర్లే లేకపోతే పేపర్లలో అన్నీ తప్పులే వుంటాయనీ అలా పేపర్లు అచ్చయితే లోకంలో అల్లకల్లోలం జరుగుతుందనీ, ఆదిశేషుడికి తిక్కరేగి భూమిని కింద పారేస్తాడని, పరమశివుడు మూడోకన్ను తెరుస్తాడనీ వీళ్ళు గట్టిగా నమ్ముతారు. కేవలం లోక కళ్యాణం కోసమే తాము పేపర్లలో తప్పులు దిద్దుతున్నాం అంటారు. అయినా ఇవన్నీ మనం నమ్మక్కర్లే.

పేపర్లలో సబ్ ఎడిటర్లని మరోరకం శాల్తీలు కూడా వుంటాయి. వీళ్ళకి ప్రూఫ్ రీడర్లకన్నా కాస్త జీతం ఎక్కువ. అంచేత సీట్లలో కూచుని సిగరెట్లు కాలుస్తూ ఎప్పుడూ ఆలోచనలో మునిగి వుంటారు. ఇంత జీతం వొస్తున్నందు వల్ల తాము మేధావులమే అయి వుంటామనే ధీమాతో గెడ్డాలు పెంచేసుకుని బిల్‌క్లింటన్‌నీ, పీవీ నరసింహారావునీ తిడుతూ వుంటారు. ప్రూఫ్ రీడర్లని వీళ్ళసలు కేర్ చెయ్యరు. వాళ్ళని సూక్ష్మజీవుల కింద పరగణిస్తారు.

ఈ సబెడిటర్లు మేధావులని ఎవళ్ళయినా నమ్ముతారేమోగానీ ప్రూఫ్ రీడర్లు మాత్రం చచ్చినా నమ్మరు. నిజానికి తామే బోలెడు మేధావులమని, సబ్‌ఎడిటర్ ఉద్యోగానికి సరిపడా మేధాశక్తి పోనూ ఇంకా తమ దగ్గర బోలెడు మేధాశక్తి మిగిలిపోతోందనీ వీళ్ళు అంటారు. సబ్‌ఎడిటర్లకి కావలసిన సమస్త లక్షణాలూ తమకి వున్నాయని, శాపవశాత్తూ ప్రూఫ్ రీడర్లమై పుట్టామనీ వీళ్ళు అమాయకులనీ, అప్పుల వాళ్ళనీ నమ్మించచూస్తారు.

ప్రజాగోల పత్రికలో రాంబాబు అని ఓ ప్రూఫ్‌రీడర్ వున్నాడు. వీడు రామాయణ, మహాభారతాల బాపతు కావ్యాలని తను రాసైగలననీ, సినిమాలకు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, మాటలు, పాటలూ అవలీలగా లాగించైగలననీ అభిప్రాయపడుతూ వుంటాడు. ఎవరైనా ప్రొడ్యూసర్ గభాల్న ఎదురుపడి స్క్రిప్టు అడిగితే లేదండం పెద్ద మనిషి తరహాగా వుండదనే వుద్దేశంతో ఎప్పుడూ డజను స్క్రిప్టులు సంచి లో పెట్టుకు తిరుగుతూ వుంటాడు.

వీడి దగ్గర రంగురంగుల ఇంకు పెన్నులు వుంటాయి. రకరకాల డైలాగుల్నీ, సన్నివేశాల్నీ వాటికి తగిన రంగు ఇంకుతోనే రాయాలనీ స్పీల్‌బెర్గో ఎవడో చెప్పాడంటాడు. అయితే వీడి పెన్నులకి మాత్రం వీడి రచనా సామర్థ్యం మీద ఆటే నమ్మకం వున్నట్టు కనపడదు. అవి ఎప్పుడూ మొండికేస్తూ వుంటాయి. అంచేత వాటిని తెగ దులుపుతూ వుంటాడు. ఆఫీసులో వీడు ఒకోసారి స్క్రిప్టు మీద కూచుంటాడు. ఇలాటి సందర్భాల్లో ఇరుగు పొరుగు సీట్లవాళ్ళు అత్యంత భక్తి ప్రపత్తులతో సాధ్యమైనంత దూరంగా తప్పుకుంటారు. గతంలో కొందరు అలా భక్తి ప్రపత్తులతో దూరంగా తప్పుకోనప్పుడు చాలా దెబ్బతినేశారు. ఆకుపచ్చ ఏరియల్‌తో వుతికినా వాళ్ళ తెల్ల చొక్కాలు రంగు రంగుల డిజైన్లని సంతరించుకున్నాయి.

ఈ రాంబాబుకి ఎప్పుడూ అయిడియాలు వొచ్చేస్తూ వుంటాయి. అవి కూడా ముందుగా ఎలాంటి హెచ్చరికా లేకుండానే వొచ్చేస్తాయి.

● ● ●

**అప్పు చెయ్యాల్సినది మన దగ్గర డబ్బులు లేనప్పుడు కాదు! అవతల వాడి దగ్గర డబ్బులున్నప్పుడు అన్నాడు రాంబాబు. వాడు రాసే నవలల్లో పాత్రలకి కూడా వాడి బుద్ధులే వుంటాయి.**

● ● ●


ఆవిడ ఎవరికైనా కష్టం
వస్తే తట్టుకోలేదు.
వక్షస్థలం మీద తల
పెట్టించుకుని ఓదార్చడం
ఆవిడ హాబీ

## జర్నలిస్ట్ కథలు

ఎప్పుడు ఎక్కడ అయిడియా వొచ్చినా దాన్ని. వెంఠనే వో పుస్తకంలో రాసేను కోవాలని యువతరానికి వీడు అనేక సార్లు సందేశం ఇచ్చాడ. 'అయిడియాలు రాక బోల్డు మంది తన్నుకు చస్తూ వుంటారు. మనకి అదేపనిగా వో్చ్చేస్తున్నప్పుడు ఎందుకు వొదులు కోవాలి? పుస్తకంలో రాసిపడేసే అవసరానికి ఉపయోగపడతాయి' అని వీడు తన అభిమానులతో (ఎవరైనా వుంటే) తరుచూ అంటాడు.

ఇలా ఎక్కడ అయిడియా వొస్తే అక్కడ నిలబడిపోయి రాసేస్తూ వుండటం చేత అతగాడి మానసిక స్థితి గురించి తోవన పోయేవాళ్ళు కొందరు అనుమానించకపోలేదు. అయినా రాంబాబు ఇవేం పట్టించుకోడు.

వీడికి ఎలాంటి అయిడియాలు వొస్తూ వుంటాయి అనే విషయం మీద ప్రజాగోల స్టార్ రిపోర్టర్ గుర్నాధం తీవ్రంగా పరిశోధన సాగించాడు.

ఓసారి ఒకటో తారీకు జీతాలు తీసుకుని, అదేరోజు ఆటోలో మరో ఆఫీసుకి వెళిపోయి అక్కడ జీతాలు తీసుకున్న వాళ్ళందరి దగ్గిరా అప్పులు చేస్తూ కనిపించాడు రాంబాబు.

"జీతాలు వొచ్చిన రోజున పాత అప్పులు తీర్చాలని గదా అంటారు పెద్దలు? ఈ రోజు అప్పులు చేస్తున్నావేం?" అని అడిగాడు గుర్నాధం.

"అవన్నీ పాత రూల్సు. ఇప్పుడు మారి పోయాయి. అయినా ఎవరికీ చెప్పని దేవరహస్యం నీకు చెపుతున్నా- విను. అప్పు చెయ్యాల్సింది మనకి డబ్బు అవసరమైనప్పుడు కాదు. అవతలి వాడి దగ్గిర డబ్బున్నప్పుడు. నీకు అవసరం వొచ్చినప్పుడు అవతలి వాడిదగ్గిర డబ్బుంటుందని గ్యారంటీ ఏవిటి?" అని అడిగాడు రాంబాబు.

వీడికి వొచ్చే ఐడియాలకి ఇదో మచ్చుతునక.

వీడు నవలలు కథలూ రాస్తాడు. వాటిలో పాత్రలకి కూడా వీడి బుద్ధులే వుంటాయి. వీడు హోటల్‌కి వెళ్ళి కాఫీ తాగడు. పొద్దున్నే లేవగానే ఎవరైనా ఫ్రెండు ఇంటికి వెళ్ళి వాళ్ళు కాఫీ ఇచ్చిందాకా కూచుండిపోతాడు. తన రచనల గురించీ, తన మేధాశక్తి గురించీ విశదీకరిస్తాడు.

వీణ్ణి వొదిలించుకోడానికి వాళ్ళు కాఫీ ఇచ్చేస్తారు. వీడి పాత్రలూ ఇదే పని చేస్తాయి.

గుర్నాధం వీడికి చాలాసార్లు చెప్పాడు- కథల్లో పాత్రలు బాగా విలాసంగా వున్నా రచయితకేం ఖర్చుకాదని, అయితే గుర్నాధం పెద్ద జీనియస్ కాదనీ జీనియస్‌లు నాన్‌జీనియస్‌ల మాట వినాల్సిన అవసరం లేదనీ రాంబాబు అభిప్రాయం.

ఈ మధ్య ప్రజాగోల సర్క్యులేషన్ పెంచే బాధ్యత వీడు కూడా తీసేసుకున్నాడు. తనో గొప్ప రచయితనని, జీనియస్‌ననీ ఎడిటర్ త్రయంబకం బావమరిది పంచాపకేశన్‌కి ఎవరూ లేకుండా చూసి నమ్మించేశాడు.

ఈ మధ్య ప్రతి పత్రికా సెక్సు తోటే అమ్ముతోందని, ప్రజాగోలలో వేసే వార్తలు సెక్సీగా వుంటం లేదని, కనీసం మంత్రులు కూడా సెక్సీగా వుండకపోగా వాళ్ళ ఫోటోలు చూస్తే జనానికి జీవితం మీద విరక్తి కలుగుతోందని, ఈ పరిస్థితిలో తన చేత సెక్స్ కథ రాయించుకోడం ఒక్కటే మార్గమనీ వీడు పంచాపకేశన్‌కి ఉపదేశించాడు. వాడు 'రైటో" అన్నాడు. ఫలితంగా ఆదివారం సంచికలో వీడి కథ వొచ్చేసింది.

అనగనగా ఓ హీరో వాడికో విశాల హృదయం. బోలెడు ఆదర్శాలు. విడోనే పెళ్ళి చేసుకోవాలనేది వీడి ఆదర్శాల్లో ఒకటి.

వీడికో గర్ల్‌ఫ్రెండ్. ఆమెకీ బోలెడు ఆదర్శాలు మరియూ విశాల హృదయం. విడో కానందు వల్ల ఆమెని పెళ్ళి చేసుకోలేకపోతాడు. అయితే తనకి కష్టం వొచ్చినప్పుడల్లా వెళ్ళి ఆవిడ వక్షస్థలం మీద తల పెట్టుకుని ఏడస్తూ వుంటాడు. ఆవిడ వోదారుస్తూ వుంటుంది. ఆవిడ ఎవరికైనా కష్టం వొస్తే తట్టుకోలేదు. వక్షస్థలం మీద తల పెట్టించుకుని ఓదార్చడం ఆవిడ హాబీ.

ఇలా వుండగా హీరో వాళ్ళ నాన్న ఏకే ఫార్టీసెవెన్ తుపాకీ పుచ్చుకుని వాడిళి వాళ్ళ మేనమావ కూతురితో పెళ్ళి చేసేస్తాడు.

ఆ అమ్మాయికీ బోలెడు ఆదర్శాలు.

అయినా హీరో ఆమెని ప్రేమించలేకపోతాడు- విడో కానందువల్ల. పోనీ విడో అయిపోరాదా అప్పుడు మనసారా ప్రేమిస్తా అంటే ఒప్పుకోదు- కాస్త పాతకాలంది అయినందు వల్ల.

ఫలితంగా తీవ్ర అశాంతికి గురవుతాడు హీరో.

రోజూ వెళ్ళి తన ఫ్రెండ్ వక్షస్థలం మీద తలపెట్టుకుని ఏడుస్తూ వుంటాడు.

ఇలా వుండగా ఓ రోజు హఠాత్తుగా రాత్రి అయిపోతుంది. దానికి తోడు వర్షం. దానికి తోడు కరెంటు పోవడం. ఆ పరిస్థితుల ప్రాబల్యం వల్ల ఇద్దరూ ఒకటైపోతారు.

ఆ ఒకటైపోడం చాలా విడమరిచి రాశాడు.

అంతా అయిపోయాక ఆవిడ అంది- చూశావా ఇంత ఉన్నతాదర్శాలు గలవాడివి ఎలా పప్పులో కాలు వేశావో. నీ పెళ్ళాం దేవత. ఇప్పటికైనా వెళ్ళి ఆమెని ఏలుకో- అని. వాడు బీభత్సంగా పశ్చాత్తాపపడి ఈ క్షణంనించే నా పెళ్ళాన్ని ఏలుకుంటున్నా, నా కళ్ళు తెరిపించావు. తను కాలిపోయి లోకానికి వెలుగునిచ్చే కొవ్వొత్తి త్యాగం నీ త్యాగం



## సెంటిమెంట్

'రాకేష్ రోషన్'కి ఇంగ్లీషు అక్షరం 'కె' అంటే ఎంతో నమ్మకం. ఆ సెంటిమెంటు కారణంగానే తన చిత్రాలన్నింటికీ 'కె'తో ప్రారంభమయ్యే 'ఖుదాగర్జ్' ఖూన్ భరీ మాంగ్, కిశన్, కన్హయ్యా, కాలాబజార్, కింగ్ అంకుల్, ఖేల్' వంటి పేర్లు పెడుతుంటాడు. కింగ్ అంకుల్ ఖేల్ చిత్రాలు ఫ్లాప్ అయినా అతను తన సెంటిమెంట్‌ను మార్చుకోలేదు. తన తాజా చిత్రానికి 'కర్ణఅర్జున్' అనే పేరు పెట్టాడు.

ముందు బలాదూర్. మాకు పట్టబోయే పాపకి నీ పేరే పెట్టుకుంటాం" అనేస్తాడ ఆవేశంగా.

అప్పుడు ఆ ఆదర్శమూర్తి ఆనంద బాష్పాలు రాలుస్తూ, అలా అనంతవిశ్వంలోకి నడుచుకుంటూ పేడౌట్ అయిపోతుంది.

ఈ కథ సంచలనం సృష్టిస్తుందని చెప్పాడు రాంబాబు. సరిగ్గా వాడు చెప్పినట్టే జరిగింది.

ఆదివారం కథపడితే సోమవారం పొద్దొన్న పదిగంటలకల్లా జంటనగరాల మహిళా మండలుల విరాళ సమాఖ్యవారు చీపుళ్ళు అప్పడాల కర్రలు బూజు దులిపే కర్రలు వగైరా ఆయుధాలు ధరించి ప్రజాగోల ఆఫీసుని ముట్టడించారు. ఆ సమయంలో రాంబాబు ఆఫీసులో లేకపోవడం చేత బతికిపోయాడు. వాడు మళ్ళీ జన్మలో మరే రచనా చెయ్యకుండా కుడి చేతిని తరిగి తీసుకుపోదామనే సంకల్పంతో ఒహావిడ కత్తిపీట కూడా తెచ్చింది.

ఎలాగైనా, తన కవిత్వంతోనైనా వాళ్ళని శాంతపరచడానికి త్రయంబకం చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు.

"ఆపవయ్యా నీ బోడి కవిత్వం. ఇంత వయసొచ్చి నీకివేం బుద్ధులు? బ్రెక్‌ఫాస్ట్‌కి ఏం తింటున్నావ్?" అని వాకబు చేసింది ఒహావిడ.

త్రయంబకం కవిత్వాన్ని బోడి కవిత్వంగా గతంలో ఎవరూ అభివర్ణించి యుండలేదు. 'ఏం తింటున్నావ్' అని కూడా ఎవరూ వాకబు చేసి యుండలేదు.

దాంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురై విరుచుకు పడిపోయాడు

పంచాపకేశన్ పత్తాలేడు.

రాంబాబు గాణ్ణి వారం రోజులు సస్పెండ్ చేస్తున్నానని, భవిష్యత్తులో వాడు కథలు గానీ గల్పికలు గానీ రాయకుండా తగు బందోబస్తు చేస్తాననీ మేనేజర్ మన్మథరావు హామీ ఇచ్చిందాకా మహిళలు శాంతించలేదు.

ఆ సాయంత్రం రాంబాబు బజార్లో కనిపించి గుర్నాధానికి చెప్పాడు- ఈ లోకం యావత్తూ తనని, తన పాత్రలనీ అపార్థం చేసేసుకుందని.

అలా ఇతరుల వక్షస్థలం మీద తలకాదు పెట్టి బాధల్ని చెపుకోడాన్నే ఉదాత్తత అంటారట. ఔదార్యం అని కూడా అనొచ్చట.

ఈ సందేశం ఇచ్చి తన రచనల్లో పాత్రలాగా నీరసంగా నడుచుకుంటూ అనంత విశ్వంలోకి ఫేడౌట్ అయిపోయాడు రాంబాబు.

●

వచ్చే వారమే

## పాఠకులకు మరో సదవకాశం

●●●●

## "విజ్ఞాన వాస్తుశాస్త్ర రహస్యాలు"

●●●●



"మీ సమస్యలకు మా పరిష్కారాలు" అనే శీర్షికతో శ్రీ బి.యోగేశ్వరరావు (బి.ఇ.; ఎమ్.బి.ఏ; ఎమ్.ఐ.యి; ఇ.I) గారి రచనలు ప్రారంభించనున్నామని తెలియజేస్తున్నాము.

గత రెండు దశాబ్దాలుగా అనంత ఆధ్యాత్మిక చింతనతో గోప్యంగా పీడితజన సేవచేస్తూ బాధాగ్రస్తులకు ఊరట, ఉపశమన, ప్రశాంత స్థితులలో ప్రాప్తములను కలుగజేసి సేవా భావంతో సమస్యలకు పరిష్కారమార్గమును సూచించే ప్రముఖ విజ్ఞాన వాస్తుశాస్త్రవేత్త. భవిష్యద్వాణి, మరియు సైకో ఎస్ట్రోపామిస్టు అయిన శ్రీ బి.యోగీశ్వరరావుగారు బి.యి; ఎమ్.బి.ఏ; ఎమ్.ఐ.యి; సి (I) ప్రతివారం "విజ్ఞాన వాస్తు శాస్త్ర రహస్యాలు" తెలియజేస్తూ మీ సమస్యలకు పరిష్కార మార్గములను మాపత్రిక ద్వారా అందజేస్తారు

## తొలిసారి

'నానా పటేకర్, వింటూ కపూర్'లు కలిసి తొలిసారిగా తెరమీద కనపడబోతున్నారు. షఫీ ఈనామ్ దార్ దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో వారు నటిస్తున్నారు.



ఆ చిత్రమే కాక ప్రముఖ నిర్మాత సుధాకర్ బొకాడె నిర్మిస్తున్న చిత్రానికి కూడా అతను దర్శకత్వం వహిస్తున్నాడు. దానికి ఆధారం 'బాయి రి బైర్ జాలి' అనే మరాఠీ నాటకం.